# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

గురువారం | 29 | జూన్ | 2023 | పేజీలు : 10






# జిల్లాలోకి అడుగుపెట్టిన భట్టి పాదయాత్ర

**-నాయకన్‌గూడెంలో ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు**
**-ఐదు రోజులు.. 32 కిలోమీటర్లు పాటు కొనసాగనున్న పాదయాత్ర**
**-30న పాదయాత్ర పైలాన్ ఆవిష్కరణ**
**-జూన్ 02న భట్టి పాదయాత్ర ముగింపు**







**కూసుమంచి, జూన్ 28(మనం న్యూస్) :** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఖమ్మం జిల్లాకు బుధవారం చేరుకుంది. జిల్లా సరిహద్దు గ్రామమైన నాయకన్‌గూడెం వద్ద జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కమిటీ అధ్యక్షుడు జావిద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు తదితరుల ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. భట్టిని భారీ గజమాలతో రాయల నాగేశ్వరరావు సత్కరించారు. గిరిజన నృత్యాలు, మహిళా కోలాటాలు, డప్పు వాయిద్యాలతో జిల్లాకు స్వాగతం పలికారు. అక్కడ నుండి పాలేరు వరకు పాదయాత్ర కొనసాగింది. గురువారం పాలేరు నుండి ప్రారంభం కానుంది.

# ప్రభుత్వాసుపత్రుల్లో ఆధునిక సదుపాయాల కల్పన

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, జూన్ 28(ఖమ్మం బ్యూరో) :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక సదుపాయాల కల్పన చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఫాకో మిషన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంటి కాటరాక్ట్ ఆపరేషన్లు అధునాతన పద్ధతిలో నిర్వహించేందుకు రూ.28 లక్షలతో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఫాకో మిషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో వైద్య, ఆరోగ్య మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, రూ. 3.46 కోట్లతో రాష్ట్రంలోని 10 జిల్లా ప్రధాన ఆసుపత్రుల్లో ఫాకో మిషన్లు ఏర్పాటు చేసినట్లు, ఇప్పటివరకు కేవలం హైదరాబాద్ లోనే ఉన్న వాటిని జిల్లాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఫాకో మిషన్ల ద్వారా కంటి ఆపరేషన్లు చాలా సులువు అవుతాయని, ఇన్ఫెక్షన్, కుట్లు, ఐ ప్యాడ్ లు ఉండవని, ఆధునికంగా, వేగవంతంగా క్యాటరాక్ట్ ఆపరేషన్ చేయొచ్చని ఆయన అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో గుర్తించిన క్యాటరాక్ట్ సర్జరీలు వేగంగా పూర్తికి ఈ మిషన్లు ఉపయోగపడతాయన్నారు. ఫాకో తో సర్జరీ తర్వాత కళ్ళజోడు అవసరం ఉండదని, ముందు ఇంజెక్షన్ అవసరం లేదని, దూరపు చూపు కళ్ళద్దాలు అసలే అవసరం ఉండదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ, ఆధునిక టెక్నాలజీ తో శుక్లాల ఆపరేషన్ సౌకర్యం పేద ప్రజలకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆధునిక యంత్రాల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతం అయ్యాయని ఆయన అన్నారు. ఈ యంత్రం ద్వారా ఆపరేషన్లు చేయించుకున్నవారు త్వరగా కోలుకుంటారన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు పనులు పూర్తయినట్లు, ఫర్నీచర్, కావాల్సిన యంత్రాల కొరకు వేచియున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# 2న ఖమ్మంలో తెలంగాణ జనగర్జన

**భట్టి పాదయాత్ర ముగింపు సభలోనే పొంగులేటి చేరిక**
**భట్టి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తెలంగాణలో సక్సెస్**
**భట్టి పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన**
**మీడియా సమావేశంలో వెల్లడించిన మాణిక్ రావు ఠాక్రే**

**ఖమ్మం, జూన్ 28(మనం బ్యూరో) :** జూలై 2న ఖమ్మంలో తెలంగాణ జనగర్జన సభ నిర్వహిస్తున్నట్లు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి మాణిక్ రావు ఠాక్రే ప్రకటించారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు బహిరంగ సభలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతారని తెలిపారు. ఈ సభలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను స్వయంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఘనంగా సన్మానిస్తారని తెలిపారు. బుధవారం కోదాడ నియోజకవర్గం మామిళ్లగూడెం వద్ద ఏర్పాటు చేసిన 2లో..

# తెలంగాణ జనగర్జన సభను జయప్రదం చేయండి

**– తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జీ మాణిక్ రావు ఠాక్రే**
**– పొంగులేటితో కలిసి సభాస్థలి పరిశీలన**



**ఖమ్మం, జూన్ 28(మనం బ్యూరో) :** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆయన అనుచర బృందం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా జూలై 2న ఆదివారం ఖమ్మంలో నిర్వహించనున్న తెలంగాణ జనగర్జన సభను జయప్రదం చేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జీ మాణిక్ రావు టాక్రే ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ శ్రేణులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా పర్యటనకు గురువారం వచ్చిన ఠాక్రే తొలుత నాయకన్ గూడెంలో పీపుల్స్ మార్చ్ ను దిగ్విజయంగా పూర్తి చేసిన భట్టి ని కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాణిక్ రావు టాక్రే కు పొంగులేటి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ జనగర్జన సభా వేదికను పొంగులేటి, జిల్లా కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం పొంగులేటి క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టాక్రే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి పొంగులేటి రాకను స్వాగతిస్తున్నామన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో ఈ సభకు అంచనాకు మించి జనం వచ్చే అవకాశం ఉ న్నందున అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచే కాకుండా పక్క జిల్లాల నుంచి కూడా భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు హాజరువుతారని తెలిపారు.

**బీఆర్ఎస్ నేతల గుండెలు పగిలిపోవడం ఖాయం: పొంగులేటి**

బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఖమ్మంలో నిర్వహించి ఆహా ఒహో అన్నారని, రాని జనాన్ని కూడా వచ్చినట్లు అంకెల్లో చూపి సంకలు గుద్దుకున్నారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కానీ జూలై 2న ఖమ్మంలో జరిగే తెలంగాణ జనగర్జనకు జనం ఎంతమంది వస్తారో మేము లెక్కేసి చెప్పడం కాదు మీరే లెక్కపెట్టుకోండని, ఖచ్చితంగా ఆ సభను చూసిన తరువాత బీఆర్ఎస్ నేతల గుండెలు పగిలిపోవడం ఖాయమని పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ జన గర్జన సభ కనివినీ ఎరుగని రీతిలో ప్రజల ఆశీస్సులతో విజయవంతంగా జరిగి తీరుతుందని తెలిపారు.



# తెలంగాణ జనగర్జనకు నగరం నుంచి 50వేల మంది తరలింపు లక్ష్యం

**– ప్రతి శీనన్న అభిమాని, కాంగ్రెస్ కార్యకర్త హాజరయ్యేలా కృషి చేయాలి**
**– డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య**
**– ఎన్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఖమ్మం నగర సన్నాహక సమావేశం**

**ఖమ్మం, జూన్ 28(మనం బ్యూరో) :** తెలంగాణ జన గర్జనకు ఖమ్మం నగరం నుంచి 50వేల మంది ప్రజల తరలింపు లక్ష్యమని ఆ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలని డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఖమ్మం నగర నాయకులకు సూచించారు. నగరంలోని ఎన్ఆర్ కన్వెన్షన్ హాల్లో బుధవారం సాయంత్రం జరిగిన ఖమ్మం నగర సన్నాహక సమావేశంలో తుళ్లూరి మాట్లాడుతూ పొంగులేటి శీనన్నతో పాటు మనం కూడా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న సభకు రాహుల్ గాంధీతో పాటు అనేక మంది జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలు హాజరుకానున్నారన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ జనగర్జన పేరుతో నిర్వహిస్తున్న ఈ నభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వేలాది మంది శీనన్న అభిమానులు హాజరయ్యే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా ఖమ్మం నగరంలోని 60 డివిజన్ల నుంచి కూడా ప్రతి ఒక్క శీనన్న అభిమాని, కాంగ్రెస్ కార్యకర్త హాజరయ్యేలా నాయకులు కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మద్దినేని బేబి స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు జగన్, దొడ్డా నగేష్, మిక్కిలినేని నరేంద్ర, కొప్పెర ఉపేందర్, బాణాల లక్ష్మణ్, మియాభాయ్, స్వరూప రాణి, రమాదేవి తదితరులు ఉన్నారు.

# ఈ విద్యా సంవత్సరం నుండే వైద్య కళాశాల తరగతులు..

**రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ**
**పాత కలెక్టరేట్ భవనంలోని 8 ఎకరాల్లోని భవనాలు అధునీకరణ పనులు పరిశీలించిన మంత్రి**



**ఖమ్మం, జూన్ 28(మనం బ్యూరో):** ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి 100 సీట్లతో తరగతులు ప్రారంభం కానున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు మీడియాకు తెలిపారు. బుదవారం పాత కలెక్టరేట్ భవనంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌తో కలసి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కొనసాగుతున్న పనులను పరిశీలించారు. మెడికల్ కళాశాల పనులు చురుగ్గా సాగుతున్నాయని, అనుకున్న సమయానికి పనులన్నీ పూర్తి చేసి తరగతులు నిర్వహిస్తామన్నారు. తరగతి భవనాలు, అందులో సౌకర్యాలు, ప్రయోగశాలలు, అధ్యాపక బృందం, విద్యుత్, వివిధ విభాగాల ల్యాబ్ లు, తరగతి గదులు, లైబ్రరీ, టాయిలెట్స్, తాగునీరు, పార్కింగ్, గ్రీనరీ, ఇతర మౌలిక సదుపాయాలను కలియ తిరిగి పరిశీలించారు. పాత కలెక్టరేట్ భవనం 5ఎకరాలు, ఆర్అండ్‌బి కార్యాలయం 3ఎకరాలు మొత్తం 8 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఆయా తరగతులు నిర్వహిస్తామన్నారు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఎదురుగా మెడికల్ కళాశాల, విద్యార్థులు, అధ్యాపకుల వసతి గృహాలు ఉండాల్సి ఉందని, అందుకోసం ప్రభుత్వం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఎదురుగా ఉన్నపాత కలెక్టరేట్ భవనం లో రూ.9 కోట్లతో ఆధునీకరించి అక్కడ తరగతులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే కళాశాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.166కోట్లను మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ఖమ్మంలో కొత్త వైద్య కళాశాల ప్రారంభ కాబోతోందని, విద్యాసంవత్రం నుంచే తరగతుల నిర్వహణ ప్రారంభం కానుంది. ఖమ్మంలో వందసీట్లతో వైద్య కళాశాల ఏర్పాటుకు ఇప్పటికే అనుమతిస్తూ నేషనల్ మెడికల్ కమిషన్ ఆదేశాలు జారీచేసిందని, దీంతో ఖమ్మంజిల్లా ఆసుపత్రి వైద్య కళాశాలగా సేవలందించబోతోందన్నారు. ఇప్పటికే ఖమ్మం ఆసుపత్రిలో ఉన్న అధునాతన పరికరాలు, సౌకర్యాల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాతో పాటు పొరుగున ఉన్న మహబూబాబాద్, సూర్యాపేట, ఏపీలోని సరిహద్దు జిల్లాల నుంచి కూడా వైద్యం కోసం రోగులు వస్తున్నారని, దీంతో ఖమ్మం మెరుగైన వైద్యానికి కేంద్రంగా ఇప్పటికే గుర్తింపు పొందిందని, రానున్న రోజుల్లో ఖమ్మం వైద్య రంగానికి హబ్ గా నిలువనుందన్నారు.



# సమయంతో పనిలేని ఇసుక మాఫియా



**బూర్గంపహాడ్ జూన్ 28 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం గోమ్మూరు సొసైటీ ఇసుకర్యాంప్ నుండి 24 గంటలూ ఇసుక రవాణా జరుగుతోంది. రోడ్డుకు ఇరువైపులా రెండు ఇసుక గుట్టలు అవి తరిగేది లేదు. వచ్చి పోయే లారీలు ఆగేది లేదు. బూర్గంపహాడ్ టు భద్రాచలం ప్రధాన రహదారి పక్కన ఉండటంతో వచ్చే పోయే వాహనాలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. ఇలా ఇసుక లారీలు ట్రాక్టర్లు తిరగడం వలన రాత్రి పగలు తేడా లేకుండా గోదావరి నదిలో నుంచి భారీ యంత్రాలతో ఇసుకను తోడుతూ పెద్ద పెద్ద టిప్పర్ లారీల్లో తీసుకువచ్చి రోడ్డు ప్రక్కనే డంపింగ్ చేస్తున్నారు. రోడ్డు మధ్యలో ఒక మనిషి నిలబడి టిప్పర్ల కోసం వచ్చి పోయే వాహనాలను ఆపుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు గమనించి ఈ ఇసుక ర్యాంపు వారికి కొంత సమయాన్ని కేటాయించి ఆ సమయంలోనే ఇసుకను డంపింగ్ చేసుకోవాలని నిర్ణయించాలని మండల ప్రజలు పోలీస్ వారిని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# భరత్ విద్యా సంస్థలలో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు





**మధిర, జూన్ 28(మనం న్యూస్):** భరత్ విద్యా సంస్థల అధినేతలు శీలం విద్యాలత, వెంకటరెడ్డి సూచనలు మేరకు బుధవారం భరత్ కిడ్స్ అండ్ టెక్నాలజీ స్కూల్ నందు బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణారెడ్డి, రమ్యారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేడుకలలో పాఠశాలలో చదువుతున్న ముస్లిం విద్యార్థులకు మిఠాయిలు తినిపించారు. అనంతరం పాఠశాలలో హిందీ ఉపాధ్యాయునిగా పని చేస్తున్న షేక్ అజీమ్ విద్యార్థినీ విద్యార్థులకు బక్రీద్ పర్వదిన ప్రత్యేకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,డీన్ రవీందర్ రెడ్డి, ఉమా, స్రవంతి, నాగరాజు, గణేష్, త్రివేణి, లక్ష్మి, శిల్ప, రాజేశ్వరి,లావణ్య,గాయత్రి, ప్రశాంతి,పద్మ,సీత,రమాదేవి పాల్గొన్నారు.

# మాణిక్యారం పాఠశాలలో ప్రాథమిక వి(మి)ద్య

-సమయపాలన లేని ఉపాధ్యాయులు
-ఇష్టం వచ్చినట్లు పాఠశాల నిర్వహణ
-వీరా ఉపాధ్యాయులు అంటున్న గ్రామస్తులు



**కారేపల్లి రూరల్, జూన్ 28 (మనం న్యూస్)** : మొక్కై వంగనిది మానై వంగునా అనే సామెత చిన్నతనంలో పిల్లలు నేర్చుకునే ప్రవర్తన వారు పెద్దయిన తర్వాత తమ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే విధంగా చెబుతుంది. ఇక్కడ విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులే సమయపాలన పాటించకుండా తమ ఇష్టం వచ్చినట్లు పాఠశాలకు వస్తే మరి ఉపాధ్యాయుల లాంటి వృక్షాలను చూసిన విద్యార్థులు అనే చిన్న మొక్కలు ఎటువంటి వ్యక్తిత్వాన్ని నేర్చుకుంటారో అర్థం కాని పరిస్థితి మాణిక్యారం పాఠశాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. వివరాల్లోకి వెళితే మాణిక్యారం ప్రాథమిక పాఠశాలలో జగన్, ఇమ్మానియేల్ రాజ్ అనే ఇరువురు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం పాఠశాల ప్రారంభించిన తర్వాత కేవలం జగన్ అనే ఉపాధ్యాయుడు మాత్రమే పాఠశాలలో విద్యార్థులకు ప్రార్థన నిర్వహించి పాఠాలు బోధిస్తున్నారు. మరొక ఉపాధ్యాయుడు ఇమ్మానియేల్ రాజు మాత్రం తమ ఇష్టానుసారంగా తొమ్మిది గంటల 36 నిమిషాలకు పాఠశాలకు చేరుకున్నారు. ఆ సమయంలో నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్న చందంగా పాఠశాలకు ఆలస్యంగా వచ్చిందే కాకుండా విద్యార్థులకు అదే సమయంలో ప్రార్థన నిర్వహించారు. పాఠశాలలో చదివే పిల్లలకు చదువు కంటే ముందుగా వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, సమయపాలన లాంటి అనేక అంశాలను ఉపాధ్యాయులు బోధిస్తూ ఉంటారు. పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు ఇమ్మానియేల్ రాజ్ తాను పాఠశాలకు ఆలస్యంగా రావడం విద్యార్థులకు ఎటువంటి సందేశం ఇచ్చే విధంగా ఉందో చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాగా ఈ పాఠశాలలో సదరు ఉపాధ్యాయుడు తీరు ఇదే విధంగా ఉందంటూ గ్రామస్తులు సైతం వాపోయారు. కాగా ప్రార్థనలో సైతం కనీసం వందేమాతరం, ప్రతిజ్ఞ చెప్పలేని విధంగా విద్యార్థులు తీరు కనిపించింది.





**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల సైతం ఇదే బాట**

ఇకపోతే ఇదే ఆవరణలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందరు ఉపాధ్యాయులు సైతం మేము ఏమి తక్కువ అన్న చందంగానే వ్యవహరించారు. తాము కూడా తొమ్మిది గంటల 36 నిమిషాలకు పాఠశాలకు చేరుకొని హుటాహుటిన ప్రేయర్ నిర్వహించారు. ఇదేమిటి అని అడిగిన మీడియా ప్రతినిధులతో ఒక ఉపాధ్యాయుడు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమయం తొమ్మిది గంటల 35 నిమిషాలు నేను సమయానికి వచ్చాము అని చెప్పడం గమనార్హం. పాఠశాల గదుల తాళాలు సైతం గ్రామంలోని పిల్లల వద్ద ఉండటంతో కొన్ని గదులు మాత్రమే తాళాలు తెరిచి వరండాలోనే విద్యార్థులు ఉపాధ్యాయుల కోసం వేచి చూశారు. అందరికంటే ముందుగానే వచ్చి గదులు తెరవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నా వాటిని విస్మరించి కచ్చితంగా మొదటి గంట సమయానికి మేము వచ్చాము అని చెప్పడం పాఠశాలలోని విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులకు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోంది. మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే వంట చేసే విద్యార్థులకు అందించాల్సి ఉండగా మండల పరిధిలోని బాజుమల్లాయి గూడెం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఇంటి వద్ద నిర్వహించి పాఠశాలకు తీసుకువస్తున్నట్లు ఉపాధ్యాయుడు దేవుల పేర్కొన్నారు. అందరి పర్యవేక్షణలో పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట చేస్తేనే మండలంలో అనేకచోట్ల నాణ్యత లోపం కనిపిస్తోంది పాఠశాలకు సంబంధించి ఇంటి వద్ద వంట చేసి పాఠశాలకు తీసుకొని వస్తే వాటి నాణ్యతపై అనుమానాలు కలగక మానదు.

**ఆలస్యం వచ్చిన వారిపై చర్యలు తప్పవు--ఎంఈఓ జయరాజ్**

పాఠశాలకు ఆలస్యంగా వచ్చిన ఉపాధ్యాయుల విషయాన్ని మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ దృష్టికి తీసుకుని వెళ్ళగా స్పందించిన ఎంఈఓ ఆలస్యంగా వచ్చిన ఉపాధ్యాయులను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని తప్పనిసరిగా వారిపై చర్యలు తీసుకుంటామని పాఠశాలలను సైతం సందర్శించి లోపాలను సరిచేస్తామని పేర్కొన్నారు. బాజు మల్లాయి గూడెం పాఠశాలలో ఇంటి వద్ద మధ్యాహ్న భోజనం వంట చేయడం ఎంఈఓ ను వివరణ కోరగా అలా చేయకూడదని వీటి పైన పూర్తి చేపడతామని తెలిపారు.

# సమావేశం పేరుతో అంగన్వాడీలు విధులకు డుమ్మా..?

--పొంతన లేని వివరణ ఇస్తున్న సూపర్వైజర్



**కారేపల్లి రూరల్, జూన్ 28 (మనం న్యూస్)**;ఒక శాఖలో సమావేశాలు నిర్వహిస్తున్నారు అంటే అందులో పని చేసే సిబ్బందికి ఉపయోగపడే అనేక అంశాలపై అవగాహన, తమ విధులకు ఉపయోగపడే అంశాల కొరకు నిర్వహిస్తూ ఉంటారు. ఇక్కడ అంగన్వాడి ఉపాధ్యాయుల సమావేశాలు మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తున్నట్లుగా ఉంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం మండల పరిధిలోని నాను నగర్ తండా అంగన్వాడి కేంద్రం ఉదయం10 గంటలు దాటినా పంచాయతీ భవనం నిర్వహిస్తున్న కేంద్రానికి తాళం వేసి ఉంది. కేంద్రానికి వచ్చిన చిన్నారులు వరండాలోనే కూర్చున్నారు. ఈ విషయమై కేంద్రానికి సంబంధించిన సూపర్వైజర్ రోహిణి దృష్టికి తీసుకొని వెళ్లి వివరణ అడగగా బాజుమల్లాయిగూడెం పంచాయతీలో ప్రీస్కూల్ కు సంబంధించిన సమావేశం ఉందని ఉపాధ్యాయురాలు కళావతి సమావేశానికి వెళ్లారని తెలిపారు. ఈ సెక్టర్ పరిధిలోని పలు అంగన్వాడీ ఉపాధ్యాయులకు సమావేశం ఉందని తెలిపారు. సమావేశం జరిగే బాజుమల్లాయిగూడెం పంచాయతీ కార్యాలయానికి వెళ్లి పరిశీలిస్తే సూపర్వైజర్ తెలిపిన విషయానికి అక్కడ ఉన్న వాస్తవానికి పొంతన లేకుండా ఉంది. సమావేశంలో ఉన్నారు అని చెప్పిన నానునగర్ తండా అంగన్వాడీ కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు కళావతి సమావేశం వద్ద లేకపోవడం గమనార్హం. మరలా ఈ విషయమై సూపర్వైజర్ ను వివరణ కోరగా ఉపాధ్యాయురాలు వెళ్లారని అనుకున్నానని, నాకు ఫోన్ కలవలేదని ఇప్పుడే అక్కడికి వస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులను పర్యవేక్షించాల్సిన సూపర్వైజర్ ఈ విధమైన పొంతనలేని సమాధానాలు చెప్పడం సమావేశాలను అడ్డుపెట్టుకొని ఉపాధ్యాయులు విధులకు డుమ్మాలు కొడుతున్నారా అనే అనుమానాలకు అవకాశం కల్పిస్తోంది. వీటి పైన ఉన్నతాధికారులు స్పందించాలని పలువురు గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# చీమలపాడు పల్లె దావఖానాకు సిబ్బంది కేటాయింపు

--కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ కిషోర్



**కారేపల్లి రూరల్, జూన్ 28 (మనం న్యూస్)**; మండల పరిధిలోని చీమలపాడు పల్లెదావకాన లో నూతన వైద్య సిబ్బంది కళ్యాణి రెండు రోజుల క్రితం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్ పల్లెదావఖానాను సందర్శించారు. పల్లే దావఖానాను పరిశీలించి బిపి పరీక్ష నిర్వహించుకున్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ ప్రత్యేక చొరవతో ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ నియామకాల్లో భాగంగా ఏజెన్సీ ప్రాంతమైన చీమలపాడు పల్లె దావకానకు ఒక సిబ్బందిని కేటాయించడం సంతోషకరమైన విషయం అన్నారు. కాగా చీమలపాడు ప్రాంతంలో 24 గంటల ఆసుపత్రి అవసరం ఉన్నదని ఏజెన్సీ ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాధులతోపాటు అనేక దీర్ఘకాలిక వ్యాధుల పరీక్షలకు మండల కేంద్రానికి రావడానికి వ్యయ ప్రయాసలు చేయాల్సి వస్తుందని, ఇప్పటికే అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నామని ప్రజా ప్రతినిధులు ప్రతిపాదనలు పంపించినా అధికారులు నిర్లక్ష్యంతో ఆలస్యం జరుగుతుందని, అధికారులు తమ పని త్వరగా పూర్తి చేసి 24 గంటల వైద్యశాల కృషి చేయాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# డీఎస్పీగా పదోన్నతి పొందిన సూర్యదేవర వెంకటేశ్వరావుకు ఘన సన్మానం



**మధిర,జూన్28(మనం న్యూస్)**: మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన సూర్య దేవర వెంకటేశ్వరరావు సిఐగా విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం 141 మంది సీఐలకు డిఎస్పీలుగా పదోన్నతిని కల్పించింది. దీనిలోని భాగంగా సిఐ నుండి డిఎస్పీగా ప్రమోషన్ పొందిన సూర్యదేవర వెంకటేశ్వరరావు ను సిరిపురం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కన్వీనర్ చావా వేణుబాబు ,సర్పంచ్ పెద్ద బుచ్చయ్య, నల్లమల్ల సూర్యం, గుర్రాల పెద్ద సైదిరెడ్డి, సాదినేని వెంకటేశ్వరరావు నంబూరు శ్రీనివాసరావు పూజారి, అవదానల రామకృష్ణ, పట్టాభి, నల్లమల శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, బుజ్జి బాబు, పెయింటర్ భాస్కర్ పాల్గొన్నారు.

# గణపతిరెడ్డికి సండ్ర నివాళి



**సత్తుపల్లి టౌన్, జూన్ 28 ( మనం న్యూస్ )**:సత్తుపల్లి మండలం, సదాశివునిపాలెం గ్రామానికి తుంబురు గణపతి రెడ్డి ఆకస్మిక మరణం చెందగా వారి పార్థివ దేహాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వీరితోపాటు మండల నాయకులూ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, తుంబురు ప్రతాప్ రెడ్డి, గ్రామా సర్పంచ్ తుంబురు సరస్వతి దామోదర్ రెడ్డి, తుంబురు ఉమామహేశ్వరరా రెడ్డి, తుంబురు ప్రభాకర్ రెడ్డి, గ్రామా శాఖ అధ్యక్షులు మందపాటి సూర్యప్రకాష్ రెడ్డి, గ్రామా ఉప సర్పంచ్ కల్నేని వెంకటేశ్వరరావు, ఆళ్ల రమేష్ తదితరులున్నారు.

# చిన్నారి సృజనను ఆశీర్వదించిన ఎంపీపీ

**తల్లాడ జూన్ 28, (మనం న్యూస్)**: మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామంలో గోవిందు శ్రీనివాసరావు – నాగలక్ష్మి దంపతుల కుమార్తె చిరంజీవి సృజనకు పట్టు వస్త్రాలంకరణ మరియు చిరంజీవి కార్తీక్ కు పంచకట్టు వేడుక బుధవారం ఉదయం స్థానిక మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారులను అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గోవిందు శ్రీనివాసరావు,పద్మావతి, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుగ్గినేని సత్యనారాయణ,నాయకులు మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు₹ చిన్నారులను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు...

# 2024లో బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగానికి మరణశాసనమే

## శిక్షణా తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**తల్లాడ, జూన్ 28 ,(మనం న్యూస్):** బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే అది రాజ్యాంగానికి మరణ శాసనంగా మారుతుందని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు తల్లాడ కల్లూరు మండలం సిపిఎం పార్టీ సభ్యులకు రెండు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించి మొదటి రోజు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై మాట్లాడుతూ ప్రజా జీవనోపాధి సమస్యలైనా నిరుద్యోగం ధర్ల పెరుగుదలతో ప్రజలకు ఉపశమనం కలిగించేలా ఆర్థిక పురోగామనం లేదన్నారు గత రెండేళ్లలో ఒక శాతం కార్పొరేట్ల వద్ద 40 శాతానికి పైపడి సంపద కేంద్రీకృతమైందన్నారు అట్టడుగున ఉన్న 50 శాతం మంది ప్రజల వద్ద కేవలం మూడు శాతం సంపద మాత్రమే ఉందని ఆ రకంగా ఆర్థిక సమానతలు పెరిగాయి అన్నారు ధనవంతులు మరింత ధనవంతులు అవుతున్నారని పేదలు మరింత పేదలుగా మారుతున్నారు అన్నారు మణిపూర్ పరిస్థితి సంక్షోభ స్థాయికి చేరుతుందని దీని కారణం మోడీ ప్రభుత్వ వైఖరి కారణం అన్నారు ప్రతిరోజు హింస కొనసాగుతున్న ఇంతవరకు ప్రధాని మోడీ ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు రెండు సీట్లు గెలిచిన బిజెపి మణిపూర్లో అధికారం చేపట్టిందన్నారు అదేవిధంగా తెలంగాణలో 25 నుంచి 30 సీట్లు గెలిచి తెలంగాణ లో ఏదో విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కుయుక్తులు పన్నుతుందని ఆరోపించారు మునుగోడు దెబ్బతో బిజెపి శ్రేణులు స్పీడు తగ్గించాయన్నారు బిజెపి విజయం సాధిస్తే పరిస్థితులు వేరే విధంగా ఉండేయన్నారు టిఆర్ఎస్ పార్టీకి కమ్యూనిస్టులు మద్దతు ఇవ్వడం వలన బిజెపి స్పీడ్ కు బ్రేకులు వేయగలిగేమన్నారు మత రాజకీయాలు చేస్తూ ప్రజలను మతం పేరు మీద విడగొట్టి ప్రజల ఆస్తులను కార్పొరేటర్లకు కట్టబెడుతున్నారని భయపెట్టారు లక్షల కోట్ల కార్పొరేట్ అప్పులను రైట్ అప్ పేరుతో దొడ్డి దారిన రద్దు చేస్తున్నారని అన్నారు ఇప్పటివరకు 9 సంవత్సరాలు కాలంలో పది లక్షల కోట్ల అప్పులు రద్దు చేశారని ఇదే కాలంలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్న రైతుల రుణమాఫీ చేయడానికి మనసు రావడంలేదని ఆవేదన చేసి వ్యక్తం చేశారు, పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజలను రోడ్డున పడేశారని ఆరోపించారు దేశవ్యాప్తంగా రాబోయే ఎన్నికల్లో కమ్యూనిస్టుల కీలక పాత్ర పోషించడం ఖాయం అన్నారు రాష్ట్రంలో బిజెపి విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని సిపిఎం శ్రేణులకు సూచించారు అని బిజెపిని నిలువరించేందుకు అవసరమైతే కాంగ్రెస్కు సహకరిస్తామన్నారు పార్టీ వైఖరి సిద్ధాంతాలను అధ్యయనం చేసి పట్టు సాధించాలన్నారు సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మాచర్ల భారతి సిపిఎం సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు షేక్ మస్తాన్ నల్లమోతు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంటేషన్ బాధితులకు ప్రత్యామ్నాయం చూపాలి : సీపీఐ(ఎం)



**కారేపల్లి, జూన్28 (మనం న్యూస్) :** పేదలు సాగు చేసుకుంటున్న పోడుపై హక్కు దక్కటానికి సీపీఐ(ఎం) మార్గదర్శకత్వంలో ఎన్నోపోరాటాలు చేసి నిర్భంధాలు ఎదుర్కోవల్సి వచ్చిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం అన్నారు. బుధవారం కారేపల్లి లోని భాగం రామనర్సయ్య భవన్లో జరిగిన పోడుదారుల సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటున్న పోడుకు హక్కు దక్కటానికి వీరోచిత పోంటాలు నెరపటం వలనే సాధ్యమైందన్నారు. ఈనెల 30న ఖమ్మం జిల్లాకు చెందిన 6598 మంది పోడుసాగుదారులకు 12470 ఎకరాలకు ప్రభుత్వం హక్కులు ఇచ్చే ఏర్పాటు చేసిందన్నారు. దీనిలో పోడు ఉద్యమ కేంద్రమైన సింగరేణి మండలానికి చెందిన వారు అధికంగా 1564 మంది ఉన్నారని తెలిపారు. మాణిక్యారం, ఎర్రబోడు ప్రాంతంలో ప్లాంటేషన్ కు ప్రత్యామ్నాయం భూమి విషయమే ఉద్రిక్త పరిస్థితులు ఉన్నాయని అధికారులు దానిని శాంతియుతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోడుకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ పోడు హక్కు పత్రాల జారీలో గ్రామసభలదే తుది నిర్ణయమని చెప్పిన ప్రభుత్వం తర్వాత గ్రామసభల తీర్మానాలకు విలువలేకుండా చేసిందని విమర్శించారు. గిరిజనేతర పోడు సాగుదారులు ఎవరికి హక్కులు ఇవ్వక పోవటం విచారకమన్నారు. హుక్కు లేదనే పేరుతో గిరిజనేతర పేదలపై ఫారెస్టు నిర్బాంధాలు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. పోడుదారులు, నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోతు బన్సీలాల్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, కరపటి సీతారాములు, దాసరి మల్లయ్య, ముండ్ల ఏకాంబరం, పెంటయ్య, మాలోత్ రాంకోటి, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సండ్రకు 6వ వార్డు ప్రజల మద్దతు



**సత్తుపల్లి, జూన్ 28(మనం న్యూస్) :** సత్తుపల్లి పట్టణంలోని 6 వ వార్డులో ప్రజలు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కి స్వచ్ఛందంగా వారి మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ప్రతిసారి ఆదరిస్తూ, మరోసారి ఆశీర్వదించడానికి మద్దతు తెలిపినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ సహకారంతో వార్డులో చేపట్టిన ప్రగతి పురోగతిని వారికి తెలిపి, మిగిలి ఉన్న వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, అత్మ చైర్మన్ వనమా వాసు, చిన్నంసెట్టి రాజ్యలక్ష్మి , షేక్ ఖాసిం సాహెబ్,కోనేరు నాని, మిరియం మధు, వెన్న సుధాకర్, షేక్ హుస్సేన్, బాషా, షేక్ ఇమామ్, శామిమ్, సుంకర వాసు, కృష్ణ, వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు హనుమంతురావు, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, పలువురు వార్డు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు,...

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ మారెళ్ళ మమత



**తల్లాడ జూన్ 28 ,(మనం న్యూస్):** తల్లాడ మండలంలో అన్నారుగూడెం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ లేబర్ కార్డు వల్ల ప్రతి ఒక్కరికి 50 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సాయికిరణ్ మాట్లాడుతూ కార్మికులు పని ఒత్తిడి కారణంగా ఆరోగ్యంపై దృష్టి సారించకపోవడంతో ఇబ్బందులు పడతారని, అలాంటి వారి కోసం ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. లేబర్ కార్డు వల్ల వారికి ఇప్పటివరకు 5000 మందికి అందించామని, రానున్న రోజుల్లో ఇంకా సేవలు ఉధృతం చేస్తామని, ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, హెచ్ఎంలు రమేష్, అంగన్వాడి టీచర్ మీనా కుమారి, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి..

## మండల పార్టీ అధ్యక్షుడు వీర మోహన్ రెడ్డి

**తల్లాడ జూన్ 28 ,(మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డెం వీర మోహన్ రెడ్డి అన్నారు . బుధవారం మండల పరిధిలోని కుర్నవల్లి, కలకోడెమ, బస్వాపురం గ్రామాలలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిని చైతన్య పరచాలన్నారు, ప్రభుత్వం నుండి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని పేర్కొన్నారు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక చొరవతో అభివృద్ధి సంక్షేమ పథకాలను దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా మంజూరు చేశారని తెలిపారు, పార్టీ అభివృద్ధికి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జోన్ చైర్మన్ దిరిశాల దాసురావు, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి,అయిలూరి శివారెడ్డి, అన్నెూ కోటారెడ్డి, సేలం రామకృష్ణారెడ్డి ఆదూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# బాధితులకు బీఆర్ఎస్ నేతల సాయం

**కారేపల్లి రూరల్, జూన్28 (మనం న్యూస్):** కారేపల్లి మండలంలో బాధితులను బుధవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఆర్థిక సాయ చేశారు. వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్ ఆదేశాలతో మండల రైతు బంధు మాజీ కన్వీనర్ హన్మకొండ రమేష్ ఆధ్వర్యంలో నాయకులు గంగారంతండాలో క్యాన్సర్ తో బాధపడుతున్న భూక్యా సేవ్ ను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఆదే గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు నూనావత్ కిరణ్ నాయనమ్మ నూనావత్ సాల్ని మృతిచెందటం ఆమె మృతదేహాన్ని సంధర్శించి నివాళ్లు ఆర్పించారు. కుమారులు నూనావత్ వస్రాం, మోతీలాల్కు సానుభూతిని తెలిపారు. మేకలతండాలో అనారోగ్యంతో మృతి చెందిన బానోత్ దేవిజ్యా మృతదేహాన్ని సందర్శించి నివాళ్లుఆర్పించారు. బాధితుల పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు భూక్యా సాములు, భూక్యా బన్సీలాల్, నూనావత్ శ్రీను, దారావత్ రాజు, గోపి, రమేష్, జక్కుల కొండలు, శివ కళ్యాణ్, బానుసిగ్ హన్మకొండ నరేష్, భూక్యా సురేష్, డాక్టర్ బాషా తదితరులు ఉన్నారు.

# కళ్ళుండి కూడా చూడలేని కబోదివి నీవు

## లింగాల కమల్‌రాజ్‌పై సూరంసెట్టి కిషోర్ విమర్శలు

**మధిర,జూన్28(మనం న్యూస్):** మధిర మండలం చిలుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ మాట్లాడుతూ ఒక నాయకుడు ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే ఎక్కడ తిరుగుతున్నాడు, ఏం చేస్తున్నాడు అని మాట్లాడినాడు. నాయనా మా నాయకుడు నీలాగా మరియు మీ నాయకుడు లాగా మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టే నాయకుడు కాదు, మా నాయకుడు రాష్ట్ర నాయకుడు అసెంబ్లీ సమావేశాల్లో కూడా ప్రశ్నించగల దమ్మున్న నాయకుడు. నీలాగా ఒక జిల్లాకు నిన్ను జిల్లా పరిషత్ చైర్మన్ చేస్తే మధిర చుట్టూ మాత్రమే తిరుగుతూ గల్లిలో పిల్లిలా తిరుగుతున్నవు, మిగతా నాలుగు నియోజకవర్గాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ అనే వాడిని ప్రజలు మర్చిపోయారు, నీవు జడ్పీ చైర్మన్ ఒక మధిర నియోజకవర్గానికేనా లేక జిల్లా మొత్తానికినా..? మా నాయకుడు తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష నేత అసెంబ్లీలో ప్రశ్నించేది మా నాయకుడే, రాష్ట్రంలో మండుటెండను సైతం లెక్కచేయకుండా అలాగే గాలి వాన సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నది మా నాయకుడు భట్టి విక్రమార్క నీవా ఆయన గురించి మాట్లాడేది ని స్థాయి ఎంత, బుద్ధుండాలి నాలుగు సంవత్సరాలుగా మధిర పట్టణంలో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను కనీసం పునాదుల నుంచి పైకి లేపలేని వాడివి నీవు ఏ సమస్యల మీద పోరాడుతున్నావని అనుకోవాలి భట్టి విక్రమార్క ప్రజల్ని సమస్యలను ప్రశ్నించగలడనే అసెంబ్లీకి పంపిస్తున్నారు.నీకు చేతకాదని నిన్ను ప్రజలు 3 సార్లు ఛీ కొట్టారు. ఏప్పటికైనా మధిర నియోజకవర్గ నుంచి గెలిచేది భట్టి



విక్రమార్కనే ఒకవేళ నీకు భట్టి విక్రమార్క కనబడట్లేదని తెలిస్తే రేపు రెండో తారీకు ఖమ్మం లో జరగబోయే భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు భారీ బహిరంగ సభకు వచ్చి చూడు తెలుస్తుంది ప్రజలు ఎవరిని ఆదరిస్తున్నారు అని. మధిర చుట్టు తిరిగే నీవు ఎక్కడ రాష్ట్ర మొత్తం తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న భట్టి విక్రమార్క ఎక్కడ నువ్వు భట్టి విక్రమార్క గురించి మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఆచితూచి మాట్లాడాలి. స్టేజి దొరికింది కదా మైకు పట్టుకొని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే అది నీకే నష్టం అని అన్నారు.ఈ సమావేశంలో మధిర మున్సిపల్ కౌన్సిలర్ కోన ధని కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దారా బాలరాజు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు , నిడమానూరి వంశీ, సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, తంబళ్ల ఏడుకొండలు, రెంటపల్లి శ్రీనివాసరావు, కంచర్ల శాంతయ్య, బండారి శ్రీనివాస్. సాకి దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీ

## పాఠ్యపుస్తకాల వ్యాపారాన్ని నియంత్రించడంలో విద్యాశాఖ విఫలం

## పిడిఎస్ యు. జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వి

**ఇల్లందు, జూన్ 28 (మనం న్యూస్) :** ఇల్లందు ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రైవేటు పిడిఎస్యు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ పాల్గొని మాట్లాడుతూ విద్యాసంస్థల యాజమాన్యాలు చేసే ఫీజుల దోపిడీ, పాఠ్యపుస్తకాల వ్యాపారం యధేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృథ్వీ విమర్శించారు. 2023 24 నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై విద్యా సంవత్సరంలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థలలో అడుగడుగునా సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రవేట్ విద్యాసంస్థలను ఆశ్రయించిన విద్యార్థుల వద్ద ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులను వసూలు చేస్తూ నేటికీ నోటీస్ బోర్డులపై ఫీజు వివరాలను నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాసంస్థలపై ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో దీనికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు,పుస్తక వ్యాపారస్తులు కుమ్మక్కై ప్రాథమిక విద్యాభ్యాస పుస్తకాలను సైతం ఆకాశానంటే ధరలకు విక్రయించి లక్షల రూపాయలను సొమ్ము చేసుకునే వీరిపై విద్యా శాఖ అధికారులునోరుమెదపకపోవడంలో అంతర్యం ఏమిటని




ప్రశ్నించారు. ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు లేక ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులు భరించలేక పేద విద్యార్థుల విద్యకు దూరమవుతున్నారని తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని చేసి ప్రైవేటు విద్యాసంస్థల దోపిడికి కళ్లెం వేయాలని డిమాండ్ చేశారు. విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాల వ్యాపారం చేసే వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ధరలు నియంత్రించి విక్రయించుకోవాలని లేనిపక్షంలో పి డి ఎస్ యూ ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించి పోరాటాలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో పి డి యస్ యూ ఇల్లందు పట్టణ కార్యదర్శి ఎ.పార్ధసారధి, సహాయ కార్యదర్శి గంగాధర గణేష్,కోశాధికారి తరుణ్, నాయకులు కార్తీక్ పాల్గొన్నారు.

# అధిక ఫీజులుపై జిల్లా కలెక్టర్ స్పందించాలి

**ఇల్లందు, జూన్ 28(మనం న్యూస్) :** ప్రయివేటు,కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రించడంలో జిల్లా అధికారులు విఫలమయ్యారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బయ్యా అభిమన్యు పేర్కొన్నారు. ఇల్లందు డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బయ్యా అభిమన్యు మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు, యూనిఫాం,షూస్,టై,స్పోర్ట్స్ మెటీరియల్ వంటివి విచ్చలవిడిగా అమ్ముతున్నారనీ అన్నారు. ఒక్కో ప్రైవేటు పాఠశాలలో ఎల్ కేజీ విద్యార్థి నుండి 20 వేల రూపాయలు వసూళ్ళు చేస్తున్నారని అన్నారు.

ఫీజుల నియంత్రణకి కేబినెట్ సబ్ కమిటీ వేసి ఏం సాధించారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. కలెక్టర్ నేతృత్వంలో డిఎఫ్ఆర్సీ కమిటీలు వేసి,ఫీజులు నిర్ణయించాలని అన్నారు.ఇల్లందు పట్టణంలో అనేక పాఠశాలలు నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్నారనీ,తమ వైఖరి మార్చుకోవాలనీ లేదంటే పాఠశాలల ఎదుట ఆందోళన చేపడతామనీ,సీజ్ చేసే వరకూ పోరాడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్ వినయ్ సిద్ధార్థ ఉదయ్ కిరణ్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా ప్లేట్ -గ్లాస్ పంపిణీ చేసిన కందాళ విజయమ్మ

**కూసుమంచి జూన్ 28, ( మనం న్యూస్ ) :**కూసుమంచి మండలలోని 23 పాఠశాల్లో 549 మంది విద్యార్థిని,విద్యార్థులకు కందాళ ఫౌండేషన్ ద్వారా ప్లేట్-గ్లాస్ స్వయంగా అందించిన కందాళ విజయమ్మ ,కూసుమంచి మండలం మునిగేపల్లి,



ఆగ్రహారం, నేలపట్ల,లోక్యా తండా,కోక్యా తండా గ్రామాల్లోని 23 ప్రభుత్వ పాఠశాలను,అంగన్వాడీకేంద్రలను సందర్శించి,549 విద్యార్థిని,విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కొరకు కందాళ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్లేట్-గ్లాస్ స్వయంగా ప్రతి ఒక్క విద్యార్థికి అందించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ , ఈ కార్యక్రమంలో వివిధ గ్రామఈ కార్యక్రమంలో వివిధ గ్రామపంచాయతీలఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు ,ఎంపీటీసీలు , జడ్పిటిసి,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన కందాళ విజయమ్మ

**కూసుమంచి జూన్ 28 , ( మనం న్యూస్ )** :ఇటీవల కాలంలో వివిధ కారణాలతో మృతి చెందినిన కుటుంబాలకుకందాల విజయమ్మ ఆర్థిక సహాయం అందించారు,కూసుమంచి మండలం మునిగేపల్లి తుపాకుల హుస్సేన్, నాగేల్లి నరేష్ఆగ్రహారం మల్లెల నారాయణ, కర్ల సత్యం కోక్యా తండా తేజావత్ బిలియా, ఆమ్ గోత్ తావుర్యా కుటుంబాలను పరామర్శించి,ఓదార్చి,మనో ధైర్యాన్ని కల్పించిన పాలేరు శాసనసభ్యులు కందాళ





ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ .ఈ 6 కుటుంబాల సభ్యులకు 10,000/- రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇంటూరు బేబీ శేఖర్, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ,ఆసిఫ్ పాషా, వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు ,గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని పీవీ జయంతి వేడుకలు

**సత్తుపల్లి, జూన్ 28(మనం న్యూస్) :** భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించికొని సత్తుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశంలో పీవీ ఎన్నో సంస్కరణలు చేశారని గుర్తు చేశారు. పీవీ దేశానికి అందించిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు అని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, పట్టణ బిఆర్ యస్ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ, కార్యదర్శి అంకం రాజు, నాయకులూ గాదె సురేష్, గొర్ల ప్రభాకర్ రెడ్డి, అప్పారావు, నాగరాజు, నడ్డి ఆనందరావు, అబ్దుల్లా, నరసింహారావు, యలమర్తి శ్రీనివాసరావు, కోడూరి వీరకృష్ణ, చంటి, నరుకుల్ల శ్రీను, కౌన్సిలర్లు గుండ్ర రఘు, మట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు....

## పదో వార్డును సందర్శించిన మున్సిపల్ కమిషనర్ జి రఘు

**– వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరిన కౌన్సిలర్**



**కొత్తగూడెం, జూన్ 28(మనం ప్రతినిధి) :** కొత్తగూడెం మున్సిపాలిటీలోని వార్డు విజిట్ లో భాగంగా పదో వార్డును మున్సిపల్ కమిషనర్ జీ రఘు బుధవారం సందర్శించారు. 10 వ వార్డులో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి వార్డును సందర్శించి పరిష్కరించాలని వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ విజ్ఞప్తి మేరకు వార్డును సందర్శించిన మున్సిపల్ కమిషనర్ రఘు దృష్టికి వార్డులో నెలకొన్న ప్రధాన మంచినీటి సమస్య , గుంతలు పడ్డ రోడ్లు ,రహదారుల మీద కూలిపోయిన కల్వర్టులను, అలాగే ఓపెన్ జిమ్ తదితర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధి నుండి ప్రజలను కాపాడేందుకు మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కమిషనర్ తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ సానుకూలంగా స్పందించినట్టు ఆమె తెలిపారు. వార్డును సందర్శించిన వారిలో టౌన్ ప్లానింగ్ అధికారి ప్రభాకర్ ,ఏఈ రాము ,సానిటరీ ఇన్స్పెక్టర్ వీరభద్ర చారి ,జవాన్ రామారావు తదితరులు ఉన్నారు.

## కొర్నివెల్లిలో ఆయుర్వేదిక్ వైద్య శిబిరం...



**కరకగూడెం, జూన్ 28 (మనం న్యూస్):** కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి గ్రామపంచాయతీ లోని కొర్నివెల్లి గ్రామంలో ఆయుర్వేదిక్ వైద్యాధికారి సిహెచ్ కుమారస్వామి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 180 మంది పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన కాలం నుండి ఆయుర్వేదిక్ మందులు అందుబాటులో ఉన్నాయని ఆయుర్వేదిక్ మందులు వాడడం వలన సైడ్ ఎఫెకట్స్ రావని దీర్ఘకాలిక వ్యాధులకు కూడా మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. జనరిక్ మందులు యాంటీబయాటిక్ అధికమాతాధిలో వాడడం వలన శరీరం డ్రగ్స్ కు అలవాటు పడుతుందని దాని ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు నయం కావని. ఆయుర్వేదిక్ మందులతో దీర్ఘకాలిక వ్యాధులను నివారించవచ్చు అని ఆయన తెలిపారు. షుగర్ బీపీ థైరాడ్ మలబద్ధకం మొలలు వంటి రోగాలకు ఆయుర్వేదంలో ఉచితంగా మందులు ఇవ్వబడతాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎన్ ఓ శ్రీనివాసరావు, ఏఎన్ఎం పద్మ ఆశా వర్కర్ సరిత, తదితరులు పాల్గొన్నారు

## పోస్ట్ ఆఫీస్ ద్వారా మెడిక్లెయిమ్ చెల్లింపు



**భద్రాచలం, జూన్ 28( మనం న్యూస్):** భద్రాచలం హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు జి .కుమార్ అను ( ఆర్టీసీ డ్రైవర్) రు .399 ఏ ఐ జి ఇన్సూరెన్స్ తీసుకోవడం జరిగిందని, అతనికి ప్రమాద భీమా బుధవారం చెల్లించినట్లు పోస్ట్ మాస్టర్ రామ్మోహన్ రావు తెలిపారు . కుమార్ కు బైక్ ఆక్సిడెంట్ జనవరి నెలలో జరగడం వల్ల చేయికి ఆపరేషన్ చేయగా,ఏ ఐ జి ఇన్సూరెన్స్ పోస్ట్ ఆఫీస్ ద్వారా చేసుకోవడం వల్ల పోస్ట్ ఆఫీస్ వారు తన ఖాతాలో రు.62,740 మెడికల్ క్లైమ్ డబ్బులు వేయడం జగిగిందని తెలిపారు . ప్రజలు పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రమాద భీమా పొందాలని ఆయన కోరారు. బుధవారం సంబంధిత చెక్ ను కుమార్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి వి.సచిందర్ , మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎల్పీ నేత భట్టికి మండల నేతల స్వాగతం



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 28(మనం న్యూస్):** పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సూర్యాపేట జిల్లా ముగించుకొని ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం లోకి ప్రవేశించిన సందర్భంగా సీఎల్పీ నేత మధిర శాసనసభ్యులు మల్లు బట్టీ విక్రమార్క గారికీ స్వాగతం పలికిన అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, మండల కమిటీ నాయకులు, ఇనుగంటి ప్రసాద్ ఇనుపనూరి జమలయ్య. ఇండ్ల శీను. కలోజ నరాౌహ. మయర కృష్ణ. మరగనీ రవి .తదితరులు పాల్గొన్నారు

## మందకొండిగా కస్తూర్బా పాఠశాల భవన నిర్మాణం

**గడువు తీరినా అందుబాటులోకి రాని భవనం**
**నాణ్యత లోపంతో నిర్మాణం**
**ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి**



**ఆళ్లపల్లి జూన్ 28 (మనం న్యూస్):** మండల కేంద్రంలో 3 కోట్ల 30 లక్షల రుతో నిర్మిస్తున్న కస్తూర్బా పాఠశాల భవనం గడువు తీరిన అందుబాటులోకి రాకపోవడం కాంట్రాక్టర్లు నాణ్యత లోపంతో ఇష్టారాజ్యంగా కట్టుబడులు చేస్తుండడంతో ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి ఆగ్రహం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాత్కాలిక భవనంలో విద్యార్థినిలకు మౌలిక సౌకర్యాల కొరతతో నాన ఇబ్బందులు పడుతున్నారనీ 250 మంది విద్యార్థులకు సరిపడే డైనింగ్ హాల్ సమకూర్చలేకపోయారని, ఈ విద్యా సంవత్సరం గాను ఇంటర్ అప్ గ్రేడ్ చేసినప్పటికీ రాబోయే 80 మంది విద్యార్థులకు వసతి మౌలిక సౌకర్యాలు కల్పించడంలో అలసత్వం వహిస్తున్నారని. నిర్మాణం జరుగుతున్న భవనాలలోసంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల నాణ్యత లోపంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా కట్టుబడులు సాగిస్తున్నారని,ఇటుక మరియు సిమెంట్ నాణ్యత లోపంతో భవనం నిర్మాణాలు చేపడుతున్నడంతో పగుళ్లు వచ్చే అవకాశం ఉందనీ ఆమె అన్నారు. సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్య పూరిత వైఖరి పట్ల అసహనం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.అర్.వో సదియ సుల్తానా , అర్ ఐ , కస్తూరి భాయి ఎస్.వో , రెవెన్యూ , పాఠశాల సిబ్బంది , బి.అర్.ఎస్ మండల నాయకులు కిషోర్ , ఖయ్యూం , ప్రవీణ్ , కిరణ్ పాల్గొన్నారు.

## తులసి చందుపై వేధింపులు దాడులను నిరసిస్తూ ప్రజాసంఘాల ప్రదర్శన



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28 (మనంప్రతినిధి) :** కేంద్రంలో అధికారంలోనున్న బిజెపి విధానాలను సామాజిక మాధ్యమాల ద్వారా ఎండగడుతున్న స్వంతంత్ర జర్నలిస్టు తులసి చందుపై వేధింపులు, ట్రోలింగ్, ప్రాణహాని దాడుల బెదిరింపులను రుద్రంపూర్ ప్రజాసంఘాల వేదిక నాయకులు రాసపల్లి రాజేంద్రప్రసాద్ తీవ్రంగా ఖండించారు. ఇది ఫాసిస్టు దోరణికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. తమ విధానాలను ప్రశ్నించే వ్యక్తులు, శక్తులపై దాడి చేయడం బిజెపి అధికారంలోకి వచ్చాక పరిపాటిగా మారిందని విమర్శించారు బుధవారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ పంచాయతీ పరిధిలోని తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రాంగణం నుండి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, గతంలో కూడాఅదే విధంగా కల్బుర్గి, గోవింద్ పన్సారే, గౌరి లంకేష్, దబోల్కర్ తదితర మేధావులు, సామాజిక ఉద్యమకారులను బిజెపి, ఆర్ఎస్ఎస్, సంఘ్పరివార్ మతోన్మాద మూకలే హత్యచేసినటువంటి ఘటనలు మరచిపోకముందే ఆ దాడుల పరంపర కొనసాగింపే ఈనాటి తులసి చందుపై ప్రాణహాని, బెదిరింపులు. ఆమెకు అన్నివిధాల రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని పేర్కొన్నారు. ఆమెకు ఎటువంటి హాని జరిగినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూల్యం చెల్లించాల్సివుంటుందని అన్నారు. సామాజిక ఉద్యమకారులు, హేతువాదులు, లౌకికవాదులు, కవులు, కళాకారులు, పాత్రికేయులు తదితర ప్రశ్నించేవారిని, సత్యశోధన చేసేవారిని సమాజమే రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, ప్రజలపైన ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్, చుంచుపల్లి వైస్ ఎంపీపీ వట్టికొండ మల్లికార్జున్, గనిగళ్ళ వీరస్వామి, సిపిఐ పార్టీ సెక్రటరీ తోట సంతోష్, కత్తెర్ల రాములు, మహిళా సంఘాల సభ్యులు ఎడ్లపల్లి అనిత, విత్తనాల యశోద, విజయదుర్గ , మారేపల్లి చంద్రశేఖర్, ఆటో యూనియన్ నాయకులు సాగరు, సతీష్, గౌస్, హరి, శ్యాంసుందర్, బిఆర్ఎస్ నాయకులు అజార్, గాజుల శంకరు, టెంట్ హౌస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాల ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలి

**– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి**




**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28 (మనంప్రతినిధి) :** మారుమూల గ్రామంలో ఉన్న ప్రజలకు సైతం చట్టాల పట్ల కనీస అవగాహన కల్పించేందుకు న్యాయ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి భానుమతి తెలిపారు. బుధవారం దంతెలబోర గ్రామంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని తెలిపారు. గ్రామాలలో ముఖ్యంగా అర్హులై ఉండి రైతుబంధు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్ రాని వారు స్థానిక తహసిల్దార్ వారికి సమస్యలను తెలియజేయాలని అక్కడ న్యాయం జరగపోతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు దరఖాస్తును ఇవ్వడం ద్వారా సంబంధిత అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరిస్తామని న్యాయమూర్తి తెలిపారు. ప్రతి ఒక్కరు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ , ఇన్సూరెన్స్ ను అందరూ తప్పక చేయించుకోవాలని తెలిపారు. వృద్ధాప్యాలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవలసిన కనీస బాధ్యత వారి కుమారుల పైన ఉంటుందని వారికి నిరాదరణకు గురి చేసినట్లయితే సీనియర్ సిటిజన్స్ ఆక్ట్ ప్రకారం ఆర్ డి ఓ కోర్ట్ లో దరఖాస్తుని ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ తాసిల్దార్ గవర్నమెంట్ పథకాలు, ల్యాండ్ డిస్పుట్స్, కొత్త రెవిన్యూ చట్టం గురించి అవగాహన కల్పించారు. దిశా స్కిమ్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్వంచ తాహసిల్దార్ రంగప్రసాద్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కాసాని రమేష్, సీనియర్ న్యాయవాదులు లక్కినేని సత్యనారాయణ, జలసూత్రం శివరాంప్రసాద్, పాల్వంచ రూరల్ ఎస్సై శ్రీవాసు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ జి.నాగస్రవంతి, జ్యోతి విశ్వకర్మ, సర్పంచి వీర్రాజు, ఎంపీటీసీ నాగమణి, న్యాయవాది మెండు రాజమల్లు, కానిస్టేబుల్ నరేందర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# విరిగిన స్థంభం ... పొంచిఉన్న ప్రమాదం




**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం పట్టణంలో అంతర్భాగంగా ఉన్న లక్ష్మీదేవిపల్లి మండలంలో ఉన్న శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో కరెంట్ స్థంభం విరగడంతో ప్రమాదం పొంచి ఉందని, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలేజి ఆవరణలో గ్రౌండ్ ఉండటం వలన క్రికెట్ ఆడేందుకు యువకులు నిత్యం ఇక్కడకు వస్తుంటారని, విరిగిపడి ఉన్న స్థంభానికి ఉన్న విద్యుత్ తీగలు చేతులకు అందేలా ఉండటంతో ప్రమాదానికి దారితీస్తుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ అధికారులు సమస్యను గుర్తించి ప్రమాదం జరగక ముందే తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మండల కేంద్రంలో గౌడసంఘం సమావేశం



**ఆళ్లపల్లి జూన్ 28 (మనం న్యూస్):** ఏజెన్సీ ప్రాంతాలలో గౌడ్ లు ఎదుర్కొంటున్న సమస్యలపై మండల కేంద్రంలో ఆళ్లపల్లి, మర్కోడు గౌడసంఘం సభ్యులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమా వేశంలో గౌడసంఘం పెద్దలు రేసు ఎల్లయ్య ,తాళ్ళపల్లి వెంకన్న లు మాట్లాడుతూ ఏజెన్సీ లో గౌడులకు ఎటువంటి ప్రభుత్వ ప్రయోజనాలు సంక్రమించిన దాఖలాలు లేవని అన్నారు.ముఖ్యంగా గీతకార్మికులు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి మరణిస్తే,లేదా గాయపడిన వారికి రావలసిన 5లక్షల రూపాయలు అందడం లేదు, ఏజెన్సీలో గీతకార్మికులలకు లైసెన్సులు లేవు.ఏజెన్సీ లో అన్ని కులాల వారికి ప్రభుత్వ ప్రయోజనాలు లభించినప్పటికి ఒక్క గౌడులకు మాత్రమే ఏ ప్రభుత్వ ప్రయోజనాలు లభించడం లేదనీ.వెంటనే ఏజెన్సీ గౌడులకు లైసెన్సులు ఇవ్వాలని,10లక్షల రూపాయల గౌడబంధు ప్రతి కుటుంబానికి ఇవ్వాలని,ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి మరణిస్తే వారికి ప్రభుత్వం నుండి రావలసిన 5లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,తాటి ఈతవనాలు పెంచుకొనుటకు 5ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రతి గ్రామానికి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈసమావేశంలో గౌడ సంఘం నాయకులు యాసారపు బాబు,శ్రీరాం సమ్మయ్య, బత్తిని సత్యం,వెంకటేశ్వర్లు,బాబు, దీకొండ మల్లేష్,యాసారపు దర్గయ్య,రేసు తిరుమలేష్,రేసు రాము,రేసు సురేందర్,ఈశ్వర్, యాసారపు లక్ష్మయ్య,వెంకటయ్య, లక్ష్మణ్,తెలగాని పురుషోత్తం,గుండెబోయిన రామకృష్ణ,రెడ్డిమల్ల రాజు,నరేష్,మంద సాయి,బత్తిని శ్రీధర్,నలమాస వెంకన్న, బుడిగ వీరేందర్,మడత మధు తదితరులు పాల్గొన్నారు.

# మహా జనసంపర్క్‌లో ఇంటింటికి బిజెపి

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28 (మనంప్రతినిధి) :** మహా జనసంపర్క్ లో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా బుధవారం కొత్తగూడెం మున్సిపాలిటీలోని 23వ వార్డులో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 23 వార్డుల ప్రజలు అనేక సమస్యలను కోనేరు దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా కిన్నెరసాని మంచినీరు పది రోజులకి ఒకసారి కూడా రావడం లేదని చెప్పి కోనేరుకు స్థానికులు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా మిషన్ భగీరథ పైపులు వేశారు కానీ ఏ ఒక్క ఇంటికి కూడా కనెక్షన్ ఇవ్వలేదని చెప్పి ఆరోపించారు. కరెంట్ బిల్లు అధికంగా రావడం, అనేక సంస్థల కింద అప్లికేషన్ పెట్టుకున్న డబల్ బెడ్ రూమ్ కూడా ఏ ఒక్కరికి కూడా రాలేదని చెప్పి కోనేరు సత్యనారాయణ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ, స్థానికుడైన తనని గెలిపిస్తే తప్పనిసరిగా వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 23 వార్డు శక్తి కేంద్రం, బుత్ ఇంచార్జ్ హరి హరన్ యాదవ్, కిసన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోనేరునాగేశ్వరావు. యువ మోర్చా అధ్యక్షుడు జోగు ప్రదీప్ కుమార్, లక్ష్మీదేపల్లి మండలాధ్యక్షుడు రవీంద్రనాథ్. యువమోర్చా నాయకులు రాజా, ఓబిసి మచ్చ జిల్లా ఉపాధ్యక్షుడు రవి గౌడ్. పట్టణ ఉపాధ్యక్షుడు. సుద్దాల శంకర్ , పలువురు మహిళా మోర్చా నాయకురాలు అదేవిధంగా కార్యకర్తలు పాల్గొన్నారు.



# బూర్గంపాడ్ ప్రభుత్వాసుపత్రి సిబ్బంది సేవలను అభినందించిన కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 28 (మనంప్రతినిధి) :** బూర్గంపాడ్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది సేవలను అభినందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య సిబ్బంది సౌకర్యాలు కల్పన పట్ల పుష్ప గుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపి సేవలు, ఇన్ పేషెంట్ సేవలు, ఎన్ సి డి క్లినిక్ సేవలు గణనీయంగా పెరగడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో రోజుకు 30 నుంచి 40 ఉన్న ఓపి నేడు 170 నుంచి 200 కాగా, ఇన్ పేషంట్ లు రోజుకి మూడు నుండి 25 మంది కి చేరడం ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తుంది అని అన్నారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని ఆయన అభినందించారు. మరింత నిబద్ధతతో పనిచేసి ఆసుపత్రికి మంచి పేరు తీసుకొని రావాలని ఆయన కోరారు. వైద్యుల అభ్యర్థన మేరకు ఆపరేషన్ థియేటర్, అదనపు పడకలు, మార్చురీ రెన్యూవేషన్ మరియు ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సుమారు రెండు కోట్ల 70 లక్షలతో కొత్త భవంతి నిర్మాణానికి పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు చొరవతో నిధులు మంజూరు కాగా టెండర్ దశలో ఉన్నాయి. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని డి సి హెచ్ ఎస్ డాక్టర్ జి రవిబాబు తెలిపారు. కలెక్టర్ ని కలిసిన వారిలో బూర్గంపాడు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్, అనిత,హెడ్ నర్స్ శోభ, ఫార్మసిస్ట్ సురేష్, ల్యాబ్ టెక్నీషియన్ హరి, శివ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు బక్రిద్ శుభాకాంక్షలు

## – కలెక్టర్ అనుదీప్, ఎస్సీ డాక్టర్ వినీత్ జి





**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28 (మనంప్రతినిధి) :** త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగని జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిలు తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముస్లింలు ఘనంగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని తెలిపారు. రంజాన్ తర్వాత వచ్చే రెండో అతిపెద్ద పండగని చెప్పారు.త్యాగాలకు ప్రతీకగా చెప్పే బక్రీద్ పండగను ముస్లింలు భక్తి, శ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకుంటారని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిస్టరీ అధ్యాపకునికి డాక్టరేట్



**భద్రాచలం, జూన్ 28 (మనం న్యూస్):** భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న మోటపోతుల కిరణ్ కుమార్ కు జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన రాధా గోవింద్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. ప్రాచీన విద్యా విధానంపై ఆయన ఆయన పరిశోధనలు చేశారు. పరిశోధనకు సహకరించిన గైడ్ డాక్టర్ సునీల్ కుమార్ చతుర్వేది కిరణ్ కుమార్ ను అభినందించారు. ఈ సందర్భంగా బుధవారం భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ డి.భద్రయ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సివిల్స్ ' కోచింగ్ దరఖాస్తుకు గడువు మరో ఐదురోజులే

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28 (మనంప్రతినిధి) :** షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్టడీసర్కిల్ నందు సివిల్స్ ప్రిలిమినరీ మరియు మెయిన్స్ ( పదినెలల రెసిడెన్షియల్ ) కోచింగ్ కై దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరు తేదీ జూలై రెండవ తేదీయే అని స్టడీసర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 2 వేల300 మంది దరఖాస్తు చేసుకున్నారని అందులో అత్యధికంగా174 మంది నల్లగొండ జిల్లా నుంచి , సూర్యాపేట నుండి 150 , ఖమ్మం నుండి 130 , కరీంనగర్ నుండి 103, నిజామాబాద్ నుండి 103 దరఖాస్తు చేసుకున్నట్లు , డెబ్బై కి పైగా దరఖాస్తులు భద్రాద్రి , జోగులాంబ , మహబూబ్ నగర్ , మహబూబాబాద్ , మంచిర్యాల , నాగర్కర్నూల్ , పెద్దపల్లి , రంగారెడ్డి , సిద్దిపేట , వరంగల్ జిల్లాల వచ్చాయని తెలిపారు . అతి తక్కువ దరఖాస్తు లు మేడ్చల్ 23 , మెదక్ 28 , జనగాం 30 , యాదాద్రి 31 జిల్లాల నుంచి తమకు నమోదయ్యాయని తెలిపారు. రాత పరీక్షను హైదరాబాద్ , వరంగల్ , నిజామాబాద్ లలో జూలై నెల 9 వ తేదీన నిర్వహిస్తామని తెలిపారు . 100 ప్రశ్నలు కలిగిన జనరల్ స్టడీస్ పరీక్ష , 40 ప్రశ్నలు కలిగిన సి – శాట్ పరీక్ష మొత్తం 140 ప్రశ్నలు కలిగిన ఈ పరీక్షను రాసేందుకు సమయం మూడు గంటలుంటుందని తెలియజేశారు . రాత పరీక్షకు అప్లై చేసిన అభ్యర్థులు తమకు అనుకూలమైన , ఎంపిక చేసుకున్న నగరము లేదా పట్టణము నందు రాయొచ్చుని తెలిపారు. ఈ పరీక్ష ద్వారా వందమందిని ఎంపిక చేస్తామని అందులో 75 సీట్లు షెడ్యూల్ కులాల వారికి , 15 సీట్లు వెనుకబడిన తరగతుల వారికీ , 10 సీట్లు షెడ్యూల్ తెగల వారికి కేటాయించడం జరిగిందనీ తెలిపారు .

మొత్తంలో 33.33 శాఊ మహిళలకు , 5 శాతం వికలాంగులకు చెందుతాయని తెలిపారు. 2022-23 సంవత్సరంలో 18 మంది ప్రిలిమ్స్ నందు ఉత్తీర్ణులై మెయిన్స్ పరీక్ష రాసారని , అందులో ముగ్గురు ఇంటర్వ్యూ కు ఎంపిక అయి ఢిల్లీకి వెళితే ఒకరికి 885 వ ర్యాంకు వచ్చిందని ఐ ఆర్ ఎస్ ( ఇన్కంటాక్స్ ) లేదా ఐఆర్ఎస్ ( కస్టమ్స్ ) పోస్టు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ సంవత్సరం మెయిన్స్ కోచింగ్ కొరకు 21 మంది ఎంపిక అయ్యారని , వారికి స్టడీ సర్కిల్ లో కోచింగ్ ఏర్పాటులతో పాటు ఆన్లైన్ సబ్స్క్రిప్షన్లను కూడా ఏర్పాటు చేసి ఒక్కో మెయిన్స్ విద్యార్థిపైన ఒకటిన్నర లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. కాబట్టి సివిల్ సర్వీసెస్ ఆశావహులైన పట్టభద్రులు , రాష్ట్ర స్టడీసర్కిల్ నందు ప్రవేశం పొందే ఈ అవకాశం వినియోగించుకునేందుకు ప్రవేశపరీక్షకై ఆఖరు తేదీ అయిన జూలై 2 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు . ఆన్లైన్ దరఖాస్తుకై డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిఎస్ స్టడీ సర్కిల్.సిఒ.ఇన్ నందు అప్లై చేసుకోవాలని షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ తెలిపారు .

# లైసెన్సులు లేకుండా నర్సరీలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**– కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**– నారు విక్రయాల్లో నర్సరీ దారులు నాణ్యత పాటించాలి**

**– లైసెన్సు పొందిన నర్సరీ దారుల నుండి మాత్రమే నారు కొనుగోలు చేయాలి**



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28 (మనంప్రతినిధి) :** మిరప, కూరగాయల నారు విక్రయాల్లో నర్సరీ దారులు నాణ్యత పాటించాలని తద్వారా మంచి దిగుబడి వస్తుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఉద్యాన , వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో మిరప మరియు కూరగాయల నారు పెంచే నర్సరిదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం లైసెన్సు దారులు మాత్రమే నర్సరీలు నిర్వహించాలని , లైసెన్సులు లేకుండా నర్సరీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు . జిల్లాలో 33 నర్సరీలు నిర్వహిస్తున్నారని రైతులు లైసెన్సు పొందిన నర్సరీ దారుల నుండి మాత్రమే నారు కొనుగోలు చేయాలని చెప్పారు . అమ్మకాలు , కొనుగోళ్లు పకడ్బందిగా లెక్క ప్రకారం జరగాలని చెప్పారు . కొనుగోలు దారులకు తప్పక రశీదు ఇవ్వాలని ఇవ్వాలని , స్టాకు వివరాలు ప్రదర్శింప చేయాలని చెప్పారు . వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవాలని సూచిస్తూ అక్రమాలకు పాల్పడొద్దని హెచ్చరించారు . నర్సరీలలో మేలైన యాజమాన్య పద్ధతులు , సూచనలు మరియు నర్సరీల నిర్వహణ నియమ నిబంధనలు పాటించాలని చెప్పారు . వ్యవసాయశాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారును పెంచాలని చెప్పారు . ఆరుబయట పెంచే నారును కొనుగోలు చేయొద్దని , ఆ విధంగా నారు పెంచడానికి అనుమతులు లేవని ఆయన పేర్కొన్నారు . టాస్క్ ఫోర్సు సిబ్బంది తనిఖీలు నిర్వహించాలని చెప్పారు . నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారిపై , నకిలీ విత్తనాలు , నారు విక్రయించే వారిపై పిడి యాక్టు నమోదు చేయనున్నట్లు తెలిపారు . నిబంధనలు పాటించకపోతే జైలు శిక్ష తప్పదని , చట్ట ప్రకారం 50 వేలు జరిమానా లేదా ఏడాది జైలు శిక్ష లేదా రెండు విధిస్తామని చెప్పారు . నకిలీనారు , విత్తనాలు అమ్మడం , గడువు తీరినవి అమ్మడం , లైసెన్సు లేకుండ విక్రయాలు చేయడం , హెచ్ఐ విత్తనాలు అమ్మడం , ఒకరి లైసెన్సు మీద ఇంకొకరు , ప్రాంతాలు మార్చి , పేర్లు మార్పుతో విక్రయాలు చేయడం నిషేదమని చెప్పారు . లైసెన్సులు ప్రదర్శించకపోవడం , బిల్లు ఇవ్వకపోడం , స్టాకు రిజిష్టరు నిర్వహించకపోవడం సవరించే అవకాశం ఉన్న పొరపాట్లని , అటువంటి పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందిగా నిర్వహించాలని పేర్కొన్నారు . రైతులకు ఆరోగ్యవంతమైన , నాణ్యమైన నారును అందించడం వల్ల అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు . నారు ధృడంగా ఉంటేనే మొక్క ఆరోగ్యవంతంగా పెరుగుతుందని చెప్పారు . ఉద్యానపంటలకు మన జిల్లా ప్రసిద్ధి అని వేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని ఆయన చెప్పారు . నకిలీ విత్తనాలు , నారు విక్రయించే వ్యక్తుల సమాచారం అందచేయాలని , వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన పేర్కొన్నారు . తదుపరి ఉత్తమ రైతు , నర్సరీ నిర్వహణదారు పాపారావును శాలువాకప్పి అభినందించారు. ఈ సమీక్షా సమావేశంలో ఉద్యాన అధికారి జినుగు మరియన్న , వ్యవసాయ అధికారి అభిమన్యుడు , ఏడిఏ లాల్చంద్ , కెవికే శాస్త్రవేత్తలు నారాయణమ్మ , శివ , నర్సరీ యజమానలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్**



**ఇల్లందు జూన్ 28 (మనం న్యూస్) :** వర్షాకాలంప్రారంభమైనందున గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు వాతావరణ మార్పు వలన సీజనల్ వ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున వారి ఆరోగ్య స్థితిగతులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ పేర్కొన్నారు. ఇల్లందులోని సహాయ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో బుధవారం ఇల్లందు ఏ టి డి వో పరిధిలోని హెచ్ఎంలు, వార్డెన్ లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం 100% ఉండాలని, అందుకు సంబంధిత హెచ్ఎంలు ,వార్డెన్లు విద్యార్థుల ఇంటింటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు ఒప్పించి పాఠశాలలో చేర్పించే విధంగా ప్రత్యేక కృషి చేయాలని, ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండడంతో చాలా సీరియస్ గా ఉన్నారని ,దానిని దృష్టిలో పెట్టుకొని సోమవారం వరకు పిల్లలందరూ పాఠశాలల్లో 100% హాజరు ఉండేలా చూడాలని పేర్కొన్నారు. పదో తరగతి పాస్ అయి వెళ్లిపోయిన పిల్లలు ఏ కళాశాలలో జాయిన్ అయినారో వాటికి సంబంధించిన వివరాలు సంబంధిత హెచ్ఎంలు సేకరించి ప్రతిపాదనలు తనకు సమర్పించాలని, పాఠశాలల్లో పనిచేయుచున్న స్కూల్ అసిస్టెంట్లు ,ఎస్జీటీలు, సిఆర్టి లు క్యాడర్ల వారిగా జాబితా తయారు చేయాలని ,ఇప్పటికే ఏ టి డి ఓ పరిధిలోని పాఠశాలలకు విద్యార్థిని, విద్యార్థులకు అందించడానికి టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్ మొత్తం పంపిణీ చేశామని, పిల్లలు అందరి దగ్గర ఉండాలని అన్నారు. ప్రతి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఆగస్టు 10 లోగా రెండు జతల యూనిఫామ్ లు తప్పనిసరిగా పిల్లలు వద్ద ఉండాలని ,ముఖ్యంగా ఆడపిల్లల ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. శానిటేషన్, డ్రైనేజీలు, వంటగది,డార్మెంటరీ, పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉండేటట్టు చూడాలని, ప్రతి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయడానికి మెడికల్ క్యాంపులు నిర్వహణకు సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ ఆదేశానుసారం జులై 10వ తేదీ నుండి మరల వాయిస్ ఫర్ గరల్స్ ప్రోగ్రాం ప్రారంభించడానికి నిశ్చయించినందున, దానికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి పంపించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు వికలాంగులు,చెవిటి,మూగ పిల్లలు ఉంటే భద్రాచలంలోని వికాసం పాఠశాలలో చేర్పించేందుకు సంబంధిత హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, వార్డెన్లు,ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని తీసుకువచ్చి పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. అందుకోసం జిసిసి ద్వారా సరఫరా అయ్యే నిత్యావసర వస్తువులు నాణ్యతగా ఉన్న వాటిని మాత్రమే తీసుకోవాలని, మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారం అందించాలని, నిల్వ ఉన్న వస్తువులు ఏవి స్టోర్లో ఉంచకూడదని ఆయన అన్నారు..

# ఆటో కార్మికులకు జీవిత బీమా భాద్యత ప్రభుత్వానిదే

**– ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఆటో కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**– ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జమలయ్య**



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28 (మనంప్రతినిధి) :** ఆటో రంగ కార్మికులకు ప్రభుత్వమే జీవిత భీమా ప్రీమియం చెల్లించి వారి జీవితాలకు భరోసా కల్పించాలని ఏఐటియుసి అనుబంద ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గణేష్ టెంపుల్ ఆటో అడ్డాలో పునర్నిర్మించిన ఏఐటియుసి జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రదర్శనగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని కమీషనరు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ స్వయంపాదిపై ఆధారపడి జీవిస్తున్న ఆటో కార్మికులకు జీవిత భద్రత లేకుండా పోతోందన్నారు. భవన నిర్మాణ కార్మిక రంగం తరహాలో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన కార్మికులకు ఎలాంటి శరతులు లేకుండా పింఛన్ సౌకర్యం కల్పించడంతోపాటు జీవిత భీమా, హెల్త్ ఇన్సూరెన్సు వంటి సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి షరతులు లేకుండా ఆటో రుణాలు అందించాలని కోరారు. ఈ చెలాన్ల నుండి ఆటోలకు మినహాయింపు ఇవ్వాలని, కార్మికుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో రాయితీలు కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, ఆటో యూనియన్ నాయకులు కిషన్, జగదీష్, గంగాధర్, నిరంజన్, రవి, రామ్మూర్తి, అక్బర్, గోవర్ధన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటితో కలిసి నడిచేందుకు మేము సిద్ధం

**– కాంగ్రెస్ లో శీనన్న చేరికను స్వాగతించిన పలువురు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు**



**ఖమ్మం, జూన్ 28(మనం బ్యూరో):** కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్న ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డిని ఖమ్మం నగరానికి చెందిన పలువురు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు బుధవారం ఆయన క్యాంపు కార్యాలయం కలిశారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన చేరికను స్వాగతిస్తున్నామని పేర్కొంటూ పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో పొంగులేటి శీనన్నతో కలిసి తమంతా పయనించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు. పొంగులేటిని కలిసిన వారిలో కల్వకుంట్ల గోపాలరావు, కె.వి. చారి, తుములూరి లక్ష్మినరసింహారావు, దిరిశాల చిన్న వెంకటేశ్వరరావు, పాయల నాగేశ్వరరావు, కైలాస వేణుగోపాలరావు, డి.వి.ఎల్, సోమిశెట్టి వెంకటేశ్వరరావు, చిగురు ప్రభాకర్ రావు, పెనుగొండ శ్రీనివాసరావు. కొప్పెర ఉపేందర్, సాదె శంకర్, కేతినేని వేణు, నల్లమోతు లక్ష్మయ్య, పల్లెల లింగయ్య, బుర్రి చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

# బూర్గంపహాడ్ మండల కేంద్రంలో 108 వాహనం ఏర్పాటు...




**బూర్గంపహాడ్, జూన్ 28 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో 108 అంబులెన్స్ వాహనం లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ దృష్టికి రాగా కాంగ్రెస్ పార్టీ పినపాక బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పత్రికా ప్రకటన ద్వారా అధికారులకు తెలియజేయగా స్పందించిన అధికారులు వెంటనే బూర్గంపాడు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో 108 అంబులెన్స్ వాహనం ఏర్పాటు చేశారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించిన జీవీకే 108 జిల్లా అధికారులకు మరియు వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, బూర్గంపహాడ్ మహిళా అధ్యక్షురాలు భూక్య సుగుణ, ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు, కువ్వారపు వెంకటేష్, నరేష్ ధన్యవాదాలు తెలిపారు.

# వేర్వేరు ఘటనలతో ముగ్గురు మృతి

**గార్ల జూన్ 28(మనం న్యూస్):–** వేరు వేరు ఘటనలతో ముగ్గురు మృతి చెందిన సంఘటన బుధవారంనాడు గార్ల మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం గార్ల పట్టణం తహశీల్దారు బజారుకు చెందిన వేపచేదుల శివా(16) తల్లి మందలించిందనే కోపంతో ప్రక్కనే ఉన్న అమ్మమ్మ ఇంట్లో ఎవరూ లేని సమయం చూసుకోని ఇంట్లో ఉన్న దూలానికి చీరతో ఉరేసుకొని మరణించినట్లు తెలిపారు.మృతిడి అక్క శ్రావణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోచారం గ్రామానికి చెందిన తప్పారపు రుత్తమ్మ కొన్ని రోజుల క్రితం ద్వి చక్ర వాహనం పై గార్ల నుండి పోచారం పోతుండగా వానరం అడ్డురావడంతో బైక్ పై నుండి కింద పడగా కోమాలోకి వెళ్ళగా ఒ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలికి భర్త ఇద్దరు పిల్లలు ఉన్నారు భర్త వెంకటేశ్వర్లు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.పినిరెడ్డిగూడెంకు చెందిన గుగులోత్ అరుణ్ కుమార్ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేసుకుంటు జీవనం సాగించేవాడని రెండు రోజుల క్రితం రోజువారి దిన చర్యలో భాగంగా ట్రాక్టరు తీసుకొని వెళ్ళే క్రమంలో భార్య అఖిలను నీళ్ళ బాటిల్ తీసుక రమ్మనగా భార్య తెచ్చి ఇచ్చిందని అవి తాగినప్పటి నుండి అరుణ్ కుమార్ రక్తం కక్కుకోవడంతో గార్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చినట్లు తీవ్ర అస్వస్థతకు గురికాగ మేరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం అక్కడి నుండి హైదరాబాద్ కు తరలించారని అక్కడ అరుణ్ కుమార్ మృతిచెందడంతో భార్య కావాలనే తన కొడుకును హతమార్చడానికి మంచినీళ్ళ బాటిల్ లో ఏదో విషపదార్థం కలిపి ఇచ్చినట్లు తల్లి రత్న ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బానోత్ వెంకన్న తెలిపారు. అనంతరం మృతదేహాలను పోస్టుమర్టానికి తరలించినట్లు తెలియజేశారు.

# అనేక సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు పీవి

## మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం, జూన్ 28(మనం బ్యూరో) :** దేశం క్లిష్ట పరిస్థితులలో ఉన్న సందర్భాల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కిచ్చిన గొప్ప నాయకుడు మాజీ ప్రధాన మంత్రి పి.వి. నరసింహారావు అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం పి.వి. నరసింహారావు 102 వ జయంతి సందర్భంగా స్థానిక లకారం సర్కిల్ నందు గల పి.వి. నరసింహారావు విగ్రహానికి మంత్రి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తొలి తెలుగు వ్యక్తి పీవీ అని, తెలంగాణ ప్రభుత్వం వారి సేవలను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ తగినరీతిలో గౌరవిస్తుందన్నారు. పీవీ సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్



## బాధిత కుటుంబానికి పరామర్శ

**పెద్దవంగర, జూన్ 28, (మనం న్యూస్) :** మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు తండాల అయోధ్య భార్య ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మహబూబాబాద్ జిల్లా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న పరామర్శించారు పరామర్శించిన వారిలో గౌడ సంఘం మండల అధ్యక్షులు అనపురం రవి, ప్రధాన కార్యదర్శి ఎరుకలు సమ్మయ్య తదితరులున్నారు.

# ధరణి పెట్టిన చిచ్చు

**దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేపించుకున్న కొడుకు**
**మతిస్థిమితం సరిగా లేని తల్లి**
**కొడుకు పై తల్లి ఫిర్యాదు కుటుంబంలో గొడవలు**
**స్థానిక పోలీస్ స్టేషన్ ముందు కొడుకును**
**చేసిన మోసానికి కొట్టిన తల్లి**
**తమ్ముడికి వరకట్నం ద్వారా వచ్చిన భూమిని కాజేసిన అన్న**
**ఇంటిపేరు వేరు వేరుగా ఉన్న రిజిస్ట్రేషన్ చేసిన తహశీల్దార్**

**డోర్నకల్, జులై 28 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసుకున్న ధరణి వ్యవస్థ రోజురోజుకు ప్రజల నుండి విపక్షాల నుండి విమర్శలు ఎదురవుతూనే ఉన్నాయి రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ ఒకేసారి జరగడం వల్ల రైతు కుటుంబాల్లో ధరణి పోర్టల్ చిచ్చు పెడుతుంది వీరాసత్ లోనూ రైతుల వారి బాగా పంపకాలతో కూడిన సెల్ఫ్ డిక్లరేషన్ చేస్తే ఆటోమేటిక్గా పూర్తి చేస్తున్నారు.ఎలాంటివి విచారణ దర్యాప్తు లేకుండానే ఆన్లైన్ పద్ధతి ద్వారా పూర్తి చేసే విధానం గొడవలకు కారణం అవుతుంది. తాజాగా మహబూబాబాద్ జిల్లాలోను అలాంటి దారుణమే చోటు చేసుకున్నది మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలోని వెన్నారం రాముతండా గ్రామంలో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే బట్టు లక్ష్మి భర్త పేరు చంద్యా గత 40 సంవత్సరాల క్రితం వివాహమై ఇద్దరు కుమారులు ఉన్నారు భర్త 30 సంవత్సరాల క్రితం వేరే మహిళను వివాహం చేసుకొని ఉండిపోవడంతో భర్త నుండి దూరంగా ఉండడంతో పిల్లల్ని చూసుకునేవారు లేక భర్త తోడు లేక కుమారులు ఇద్దరిని తీసుకొని వస్తుంటే పెద్ద కుమారుడు తండ్రితో పాటు ఉండిపోవడంతో చిన్న కుమారుని తీసుకొని తల్లి తండ్రుల ఇంటికి రావడం జరిగింది తల్లిదండ్రుల అండదనులతో వారి సమక్షంలోనే వారి జీవనం సాగించింది సుమారు 14 సంవత్సరాల క్రితం బాధితురాల తమ్ముడు తన కుమార్తెను బాధితురాలు కొడుకుకు ఇచ్చి వివాహం నిశ్చయించారు అట్టి నిశ్చితార్థ సమయమున బాధితురాలు యొక్క కుమారుడికి రెండు ఎకరాల భూమి ఇచ్చి వివాహం జరిపించినారు ఇంటి పెద్దది కైనా బాధితురాలుపై పట్టా చేయించి ఉండడంతో 12/5/2023 కుటుంబ సభ్యులతో బాధితుల సమీప బంధువు వివాహ వేడుకలకు వెళ్ళినప్పుడు అక్కడే తండ్రి తో పాటు నివాసం ఉంటున్న తన పెద్ద కుమారుడు మతిస్థిమితం సరిగాలని (మెదడులో గడ్డ )తనకు పెన్షన్ ఇప్పిస్తానని ఏవేవో గుర్తుతెలియని మత్తు



టాబ్లెట్లు ఇచ్చి మతిస్థిమితం తనకు డోర్నకల్ ఎమ్మార్వో ఆఫీస్ కి తరలించి దొంగతనంగా అక్రమంగా పట్టా చేయించుకున్నాడని తన వంటిపై ఉన్న రెండున్నర తులాల గొలుసు అర తులం ఉంగరం నల్లపూసల గొలుసు దొంగతనంగా తన కుమారుడు తను తీసుకున్నారని ఇది తనకు తన భర్త ద్వారా గాని, వారసత్వంగా గాని రాలేదని తన కోడలు ద్వారా తనకు ప్రాప్తించిందని. పట్టా లేకుండానే దొంగ సాక్షాలతో పట్టా చేయించుకున్నాడని తన వద్ద ఒరిజినల్ పట్టా ఉందని తన గోడు ఎమ్మార్వో స్థానిక పోలీస్ స్టేషన్ లో జిల్లాఎస్పీకి విన్నవించిన పట్టించుకోవడంలేదని వాపోయింది.ఈ విషయం తనకు పూర్తిగా చెప్పకుండా ఏకపక్షంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని. ఈ సంఘటన జరిగిన రెండు రోజులకే ఎమ్మార్వో ని ఈ విషయంపై చిన్న కుమారుడు ఎమ్మార్వో గారిని అడగగా ఏవేవో సమాధానం ఇస్తున్నారని ఇంటిపేరు వేరువేరుగా ఉన్న మేము పట్టా చేస్తామని మిగతా కుటుంబ సభ్యులు వివరాలు అడగాల్సిన అవసరం లేదని మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని సమాధానం ఇస్తున్నారు అంటూ ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ కు వినతి పత్రం అందించిన ఎలాంటి న్యాయం జరగలేదని ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే దగ్గరికి వెళ్ళగా ఎమ్మార్వో మందలించి ఇలా ఎంతమందిని ఇలా రోడ్డుపడవేస్తారని హెచ్చరించారని ఈ విషయంపై పోలీస్ స్టేషన్ కి వెళ్ళగా ఇప్పటివరకు పట్టించుకునేదే లేదని ఈ దారుణ ఘటనపై తమకు న్యాయం చేయాలని భూమి రిజిస్ట్రేషన్ అని తనకు చెప్పలేదని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని పోలీసు పోలీస్ వారికి మీడియా ముఖంగా విన్నవించుకుంటున్నారు.

**చెకింగ్ వ్యవస్థ ఏది ?.**

దరణి పోస్టర్లో వారసులకు తెలియకుండానే ఒకరే భూమిని వ్రాయించుకునే వెసులుబాటు కలిగింది.భూములు విలువలు పెరిగిన నేపథ్యంలో తల్లిదండ్రుల భూమిని ఒక్కరే లేదా ఇద్దరు కలిసి మిగతా వారికి తెలియకుండానే కాజేసేందుకు సక్సేషన్ ప్రక్రియలో సెల్ఫ్ డిక్లరేషన్ ని దుర్వినియోగం చేసుకుంటున్నారు.ఈ లోపాలే కొన్ని కుటుంబాల్లో చిచ్చు రేపుతున్నాయి.గతంలో రిజిస్ట్రేషన్ అయిన తర్వాత రిజిస్ట్రేషన్ కు టేషన్ కు మధ్య కొంత సమయం ఉండేది.దాంతో అధికారులు క్లియర్ గా చెక్ చేసేవారు.ఎంతమంది ఉన్నారని వివరణ చేసేవారు.వారసత్వం ఎంతో మందికి వస్తుందని చూసేవాళ్ళు సదర్ రిజిస్ట్రేషన్ కు సంబంధించిన వాళ్ళు ఎవరైనా ఉంటే వారికి కంప్లైంట్ చేసేవా అవకాశం ఉండేది.పట్టాదారు పాస్ పుస్తకాలను ఆపే అవకాశం ఉండేది.కుటుంబ సభ్యులందరికీ సంబంధం లేకుండా ఎవరైనా ఏకపక్షంగా భూమిని రిజిస్ట్రేషన్ చేసుకుంటే దానిని అడ్డుకోవడానికి ఒక చెకింగ్ వ్యవస్థ ఉండేది.ఇప్పుడు వ్యవస్థకు మంగళం పాడారు దాంతో వరసులను దురాశ చిచ్చు రేపుతున్నది.

**ఎన్నో అనర్థాలు .**

దరణి వచ్చిన తర్వాత మిటేషన్ ద్వారా ఇప్పుడు పటిష్ట చెకింగ్ వ్యవస్థ లేదు పెద్ద వయసు ఉన్న అటువంటి తల్లిదండ్రులను ఇష్టం వచ్చినట్లుగా ఎవరు పడితేవాళ్లు రిజిస్ట్రేషన్ చేసుకునే సౌకర్యం ఉన్నది.దీనికిపటిష్టమైన చెకింగ్ వ్యవస్థ లేదు ఇలాంటి అనర్థాలకు చెక్ పెట్టాలంటే ప్రతి రిజిస్ట్రేషన్ ని గ్రామంలో ఉన్నటువంటి కొద్ది మంది పెద్దల దృష్టికి తీసుకురావడం లేదా గ్రామాల్లో సమాచారం అందజేయడం పిల్లలు ఎంతమంది ఉన్నారు ?వారసులు ఎంతమంది ఉన్నారు? అని చెక్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చెకింగ్ వ్యవస్థ లేకపోతే ధరణి పోర్టల్ పెట్టే అవకాశం ఉంది.